అల్బెండజోల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు

ప్రజాశక్తి-అమలాపురం

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం అమల్లో భాగంగా అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం విజయవంతానికి ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా సమన్వ య కమిటీ సభ్యులకు జిల్లా జెసి ఎస్.నుపూర్ అజయ్ ఆదేశించారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జెసి అధ్యక్షతన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 9న జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంను విజయ వంతం చేయాలని జిల్లా సంబంధిత సమన్వయ అధికారులను ఆదేశిం చారు. అధికారులతో కలిసి ఫిబ్రవరి 9న జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, డిఇఒ ఎం.కమల కుమారి, సాంఘిక సంక్షేమ సాధికార అధికారి పి.జ్యోతిలక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలు

- కోట, బట్లపాలిక, మసకపల్లి ప్రాంతాల్లో యథేచ్ఛగా తవ్వకాలు
- చోద్యం చూస్తున్న అధికారులు
- హైకోర్టు ఆదేశాలు బేఖాతరు

ప్రజాశక్తి-రామచంద్రపురం

నియోజకవర్గంలో కె.గంగవరం మండలంలో బట్లపాలిక, కోట, మసకపల్లి, ప్రాంతాల్లో అక్రమ ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయి. హైకోర్టు నిబంధనల ప్రకారం గోదావరి ఏటిగట్టు పరివాహక ప్రాంతంలో ఎటువంటి ఇసుక తవ్వకాలు జరగకూడదని 2019లో సూచించింది. ఈ గ్రామాలు సరిహద్దుల్లోని ఏటుగట్టుకు ర్యాంప్ వేసుకుని రాత్రి, పగలు ప్రొక్లెయినర్లతో తవ్వకాలు కొనసాగిస్తున్నారు. కోటిపల్లి, కుందూరు, గ్రామాలకు చెందిన పలువురు గోదావరి పరివాహక ప్రాంతంలో ఇసుక తవ్వకాలు వల్ల జరిగే అనర్థాలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టును ఆశ్రయించింది. దీని ప్రకారం పరివాహ ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు వల్ల ఏటిగట్టు ప్రమాదంతో పాటు రైల్వే లైన్లకు ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఆయా ప్రాంతాల్లో ఏ విధమైన ఇసుక తవ్వకాలు జరపకూడదని ఆదేశాలు ఇవ్వటంతో కొంతకాలంగా గోదావరి పరివాహక ప్రాంతంలో ఇసుక ర్యాంపులకు బహిరంగ వేలం నిలిపివేశారు. అయినప్పటికీ కొందరు అక్రమార్కులు రాజకీయ నాయకులు అండదండలతో ఇసుకను తరలిస్తూ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దీనిపై అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో రాత్రి, పగలు ప్రొక్లెయినర్లతో తవ్వకాలు జరుపుతున్నారు. హైకోర్టు ఆదేశాలతో మనుషులు తప్ప యంత్రాల ఉపయోగించకూడదని నిబంధనలనూవారు తుంగలో తొక్కుతున్నారు. ఈ విషయమై కోటిపల్లి కి చెందిన సుబ్రహ్మణ్యం, కుందూరుకు చెందిన పామర్తి బాబి, వివి.రామరాజు 2023 లో హైకోర్టును ఆశ్రయించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో తవ్వకాలు వల్ల కాటన్ బ్యారేజీ కి ప్రమాదం పొంచి ఉందని, వరదల సమయంలో ఏటిగట్టు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని ప్రతిమ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అనే పేరుతో కొందరు అక్రమ ఇసుక తవ్వకాలు కొనసాగిస్తున్నారని వాటి నిలిపి చేయాలని గత ఏడాది హైకోర్టులో రిట్ పిటిషన్ కూడా వేశారు. అయినప్పటికీ కొద్ది రోజులుగా ఏ విధమైన అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు కొనసాగించడంతో వారు తిరిగి జిల్లా స్థాయి అధికారులకు మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే కె.గంగవరం మండలంలో కొనసాగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని హైకోర్టు ఆదేశాల అమలు చేయాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. బట్లపాలిక, మసకపల్లి ప్రాంతాల్లోని అక్రమ ఇసుక తవ్వకాలను ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేవని వాటిని స్థానిక ఎస్ఐ జానీ బాషా సహాయంతో అడ్డుకున్నామని ఇటీవల ఇక్కడ నుంచి బదిలీ అయిన తహశీల్దార్ వైద్యనాథ్ శర్మ వివరించారు. అయితే కొన్ని జిరాయితీ భూముల్లో తవ్వకాలకు అనుమతులు ఉన్నాయని దానికి మైనింగ్ శాఖ అనుమతులు ఇచ్చిందని వాటిలో తవ్వకాలు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు.

మసకపల్లి వాసాల రేవు మధ్య ఇసుక తవ్వకాలు

బట్లపాలిక గ్రామం వద్ద రాత్రి సమయంలో ఇసుక తవ్వకం

ఏటుగట్టు నుంచి ర్యాంపు వేసుకున్న అక్రమార్కులు

ఇసుక అక్రమ తవ్వకాలపైప స్పందనలిలో ఫిర్యాదు

గోదావరి ఏటిగట్టు ప్రాంతమైన బ్రహ్మపురి మసకపల్లి, కోట సరిహద్దు గ్రామాల్లో ఇసుక అక్రమ తవ్వకాలపై సోమవారం కలెక్టర్‌లో స్పందనలో ఫిర్యాదుచేశాను. హైకోర్టు నిబంధనలకు విరుద్ధంగా పరివాహ ప్రాంతంలో ఇసుక అక్రమతవ్వకాలు జరుగుతున్న వాటిని అరికట్టడం లేదు. హైకోర్టు ఆదేశాలను లెక్కచేయకుండా మైన్స్ లోని కొందరు అధికారులు అనుమతులు ఇచ్చారంటూ తవ్వకాలు కొనసాగిస్తున్నారు. వీటిని వెంటనే నిలుపుదల చేయాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాను.

-కోటిపల్లి వెంకట సుబ్రహ్మణ్యం

ఇసుక తవ్వకాలపై ఫిర్యాదులను పరిశీలిస్తాం

కె.గంగవరం మండలంలోని పాతకోట, మసకపల్లి, బ్రహ్మపురి సరిహద్దుల్లో కొనసాగుతున్న ఇసుక తవ్వకాలపై తమకు వచ్చిన ఫిర్యాదులను పరిశీలిస్తాం. తాను బాధ్యతలు చేపట్టి రెండు రోజులే అయిందనీ దీనిపై నిబంధనలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

-రవీంద్రనాథ్,తహశీల్దార్, కె.గంగవరం మండలం

ఇసుక తవ్వకాలు జరపకూడదని హైకోర్టు ఆదేశాలు

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం గోదావరి పరివాహక ప్రాంతంలో ఎటువంటి ఇసుక తవ్వకాలు జరపకూడదని దీనిపై 2019లో హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీని ప్రకారం కోటిపల్లి నుంచి బ్రహ్మపురి వరకు ఎటువంటి ఇసుక తవ్వకాలు జరపకూడదు. అయితే కె.గంగవరం మండలంలోని బ్రహ్మపురి మసకపల్లి దురువుపేట పాతకోట సరిహద్దుల్లో రాత్రి, పగలు ప్రొక్లెయినర్‌తో ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయి. దీనిపై అధికారు లకు ఫిర్యాదు చేసిన పట్టించు కోవడంలేదు. దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాను. హైకోర్టు ఆ దేశాల ఉల్లంఘనపై మళ్లీ శుక్రవారం మరో పిటిషన్ దాఖలు చేస్తాం.

-వివి.రామరాజు, ప్రజాస్వామ్యవాది

సర్పంచ్‌ల గృహ నిర్బంధం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

గ్రామ సర్పంచ్‌లు తలపెట్టిన మంగళవారం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. చలో అసెంబ్లీ కార్యక్రమానికి బయలుదేరకుండా మండల పరిధిలోని ఆత్రేయపురం, లొల్ల, మెర్లపాలెం, అంకంపాలెం, రాజవరం, వద్దిపర్రు, గ్రామాల సర్పంచ్ లు సమాయత్తం అయ్యారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం రాత్రి నుంచి సర్పంచ్ ల కదలికలపై పోలీసులు నిఘా ఉంచి. గ్రామాల నుంచి సర్పంచ్‌లు చలో అసెంబ్లీకి తరలివెళ్ళకుండా ఆ యా గ్రామాల్లో మహిళ పోలీసులు సర్పంచులను నిర్బంధించారు. **మండపేట** సర్పంచుల హక్కుల సాధన కోసం రాష్ట్ర గ్రామ సర్పంచులు తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. మండలంలో తాపేశ్వరం, ఇప్పనపాడు, జెడ్.మేడపాడు గ్రామాల సర్పంచులు వాసంశెట్టి రాజేశ్వరి, కంచర్ల చంద్రశేఖర్, కుంచే వీరమణిలకు పోలీసులు నోటీసులు అందజేశారు. కపిలేశ్వరపురం సర్పంచ్ సాఖా శ్రీనివాసును పోలీసులు అడ్డుకునే నోటీసులు ఇచ్చారు.

మేర్లపాలెం సర్పంచ్‌ను గృహ నిర్బంధించిన పోలీసులు

ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

యుటిఎఫ్ రూపొందించిన ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్‌ను మంగళవారం భీమనపల్లి శిరంగు రంగనాయకమ్మ జెడ్పి ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం ఎన్.సత్యనారాయణ ఆవిష్కరించారు. మన భవిష్యత్ ను నిర్ణయించేది మనం ఎన్నుకున్న నేతలే కానీ వారి రాజకీయ భవిష్యత్ ను నిర్ణయించేది మన ఓటే అన్నారు. కార్యక్రమంలో పిడి కామన మధుసూ దనరావు, ఉపాధ్యాయులు నడింపల్లి పద్మనాభన్, ఆరవ నాయుడు,రాయి వెంకటేశ్వరరావు,పెండ్యాల శ్రీనివాసరావు, బ్రహ్మారావు, సుబ్బారావు, శ్రావణి, శారద, లక్ష్మి అనురాధ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసిన వారికి రాబోయే ఎన్నికల్లో యుటిఎఫ్ మద్దతు ఉంటుందని యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలకు పాతపెన్షన్ అమలు పైపోస్ట్ కార్డులు పంపారు కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వై.మురళి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు టి.విజయకష్ణ, మండల అధ్యక్షుడు కెపి సిహెచ్.సూర్యారావు ప్రధాన కార్యదర్శి జి.రామ్ కుమార్ నాయకులు పి.భాస్కరశాస్త్రి వై.జయావతి తదితరులు పాల్గొన్నారు.

భీమనపల్లిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఎఎన్ఎంకు సన్మానం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగర పిహెచ్‌సి వద్ద మంగళ వారం పిహెచ్‌సి ఆధ్వర్యంలో సచివాలయం ఎఎన్ఎం పెంకె.సుమలతను మంగళవారం సన్మానించారు. సుమలత అంగర సచివాలయం-1లో ఎఎన్ఎంగా వైద్య ఆరోగ్య శాఖలో విశిష్ట సేవలు అందించినందుకు ఉత్తమ ఎఎన్ఎంగా పురస్కారం అందుకుంది. డా. పియన్‌యస్‌డి.రత్నకుమారి అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో ఎంపిపి తదితరులు పాల్గొన్నారు.

ముక్తేశ్వరరావు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి- రాజోలు

రాజోలు నుంచి తణుకు బదిలీపై వెళుతున్న తహశీల్దార్ బి.మురళీ ముక్తేశ్వరరావు సేవలు అభినందనీయమని రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు అన్నారు.మంగళవారం ముక్తేశ్వరరావుకు వీడ్కోలు సన్మాన కార్యక్రమం రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఎంఎల్ఎ రాపాక మాట్లాడుతూ రాజోలు తహశీల్దార్ ముక్తేశ్వరరావు నాలుగున్నర ఏళ్ళ పాటు అత్యుత్తమ సేవలు అందించి అందరి ఆదరాభిమానాలు పొందారన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, పట్టా పాసుపుస్తకాల జారీ, జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ, 2022 వరదల్లో ఏటిగట్టు పటిష్టం, కరోనా సంక్షోభంలో కూడా మండల ప్రజలకు విశేష సేవలందించారని కొనియాడారు. తహశీల్దార్ ముక్తేశ్వరరావు మాట్లాడుతూ తమ విధి నిర్వహణలో సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం తహశీల్దార్ దంపతులకు పౌర సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ మానేపల్లి అయ్యాజీవేమా, ఎఎంసి ఛైర్మన్ రోజా రమణి, జెడ్‌పిటిసి సభ్యురాలు మట్టా శైలజ, ఎంపిపి కేతా శ్రీను వాస్, కంచర్ల శేఖర్, డిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముక్తేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న ఎంఎల్ఎ వరప్రసాదరావు

సేవలతోనే గుర్తింపు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

విధి నిర్వహణలో సేవలు గుర్తింపునిస్తాయని పలువురు వక్తలు అన్నారు. ఆత్రేయపురం మండల అభివృద్ధి అధికారిగా నాలుగున్నర సంవత్సరాల పాటు పనిచేసి బదిలీపై పశ్చిమగోదావరి జిల్లా చాగల్లు వెళ్లిన నాతి బుజ్జి కి మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సత్కార సన్మాన సభ ఏర్పాటు చేశారు అలాగే ఇక్కడ ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావు ను పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి కుండా అన్నపూర్ణ, జెడ్‌పిటిసి సభ్యుడు సాయిబాబా, కను మూరు శ్రీనివాసరాజు సర్పంచులు నరాల శెట్టి సుబ్బలక్ష్మి, గాదిరాజు ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ నాతి బుజ్జిని సత్కరిస్తున్న అధికారులు, నాయకులు

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం విశాఖకు చెందిన పెందుర్తి సుంకరణం శ్రీధర్ వెంకట పద్మావతి దంపతులు రూ.1,11,111ను చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ ముదునూరి సత్యనారాయణ రాజుకు అందజేశారు. ర్యాలి జగన్మోహిని కేశవ మరియు గోపాలస్వామి వార్ల ఆలయంలో అన్నదానం నిర్వహించేందుకు నూజివీడు మండలం, రావిచర్ల గ్రామానికి చెందిన లావు ఆనంద్ ధనకోటి ప్రసాదరావు రూ.10, 116 ఇఒ కృష్ణ చైతన్యకు అందజేశారు.

బాలబాలాజీ స్వామికి వెండి వస్తువుల బహూకరణ

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి బాల బాలాజీ స్వామికి పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం తామరాడ వాసులు కానూరి శ్రీనివాసరావు, కనకదుర్గ వెంకటలక్ష్మ దంప తులు మరియు వారి కుటుంబ సభ్యులు 2లక్షలు విలువైయిన వెండి, శంఖధార, చక్ర ధార వస్తువులను బహూకరించారని ఆల య సహాయ కమిషనర్ గ్రంది మాధవి మంగ ళ వారం తెలిపారు. దాత దంపతులకు ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తి బాబు, కొమ్ముల సూరిబాబు మద్దాలి తిరుమలశింగరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

దాతలు అందజేసిన వెండి వస్తువులు

వైసిపి మండల శాఖ అధ్యక్షునిగా 'విత్తనాల'

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట వైసిపి మండల శాఖ అధ్యక్షులుగా గంగలకుర్రు అగ్రహారానికి చెందిన విత్తనాల శేఖర్ ను నియమిస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు జెడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మంగళవారం శేఖర్ ను నియామక పత్రాలు అందజేశారు .శేఖర్ భార్య విత్తనాల దుర్గాభవాని ఎంపిటిసి సభ్యురాఇగా కొనసాగుతున్నారు. తన నియామకం నకు కష్టి చేసిన మిథున్ రెడ్డి, విప్పర్తి వేణుగోపాలరావు లకు శేఖర్ కతజ్ఞతలు తెలిపారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

విత్తనాల శేఖర్

మండపేట రూరల్ ఎస్ఐగా చైతన్యకుమార్

ప్రజాశక్తి-మండపేట

మండపేట రూరల్ ఎస్ఐగా ఎ.చైతన్యకుమార్ బాధ్యతలు మంగళవారం స్వీకరించారు. 2012 బ్యాచ్ కు చెందిన ఈయన ఎన్నికల బదిలీలో భాగంగా అంబాజీపేట నుంచి ఇక్క డికి వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతా ధికారులు, సిబ్బంది, ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరి రక్షణకు, ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తానన్నారు. గతంలో ఇక్క డ పనిచేసిన ఎస్ఐ బళ్ళా శివకృష్ణ పి.గన్నవరం బదిలీపై వెళ్లారు.

ఎ.చైతన్యకుమార్

పి.గన్నవరం ఎస్ఐగా శివకృష్ణ

మామిడికుదురు పి.గన్నవరం ఎస్ఐగా బి.శివకృష్ణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా మండపేట రూరల్ నుంచి ఆయన వచ్చారు. పోలీస్ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

9న వికాస కార్యాలయంలో 'జాబ్‌మేళా'

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని నిరుద్యోగ యువత ప్రగతి కోసం వికాస ఆధ్వర్యంలో ఈనెల 9న శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వికాస కార్యాలయం నందు జాబ్ మేళా నిర్వహిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ హిమన్షు శుక్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. మూడు కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మరిన్ని వివరాలకు వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ సెల్ నెంబర్: 94927 22436ఖఎ సంప్రదించాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఆటో డ్రైవర్‌లు నిబంధనలు పాటించాలని ఎస్ఐ,కెఎం జోషి కోరారు. ఉప్పలగుప్తంలో మంగళవారం ఆటో యూని యన్ గౌరవాధ్యక్షుడు పోతుమూడి కొండబాబు అధ్యక్షతన జరిగిన ఎస్ఐ జోషి పలు సూచనలు చేశారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్టా దుర్గాప్రసాద్,ఉపాధ్యక్షుడు కుంచే రవి నాయకులు నల్లా ఆదినారాయణ,గెద్దాడ శివ,రవణం పల్లంరాజు,తోరం శ్రీను,మహాదశ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ జోషి

దళిత సింహగర్జనకు తరలిరావాలని పిలుపు

ప్రజాశక్తి-కొత్తపేట

రాజమహేంద్రవరంలో 11వ తేదీన జరిగే దళిత సింహ గర్జన సభకు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ జివి.హర్ష కుమార్ పాల్గొంటారని తెలిపారు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం దళిత సింహ గర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... వైసిపి నాలుగున్నరేళ్ల పాలనలో దళితులపై దాడులు, హత్యలు పెరిగిపోయాయన్నారు. దీనికి నిరసనగా ఈనెల 11న రాజమహేంద్రవరం దగ్గర వేమగిరిలో దళిత సింహగర్జన కార్యక్రమం మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం దళిత సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నల్లా వెంకటరమణ, పినిపే రంగారావు, కందేరి సత్యనారాయణ, నక్కా ఏడుకొండలు, నక్కా వెంకటేశ్వరరావు, వందే స్వామికుమార్, ఎటిఎం రాజు, కవల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో పోస్టర్‌ఆవిష్కరిస్తున్న దళిత నాయకులు

ఎన్నికల నిర్వహణకు పార్టీలు సహకరించాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

వచ్చే సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా రాజకీయ పార్టీలు సహకరించాలని ముమ్మిడివరం నియోజక వర్గ అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు ముమ్మిడివరం తహశీల్దార్ బి. శ్రీను నాయక్ కోరారు. ముమ్మిడివరం తహశీల్దార్ కార్యాలయం నందు మంగళవారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు బ్లాక్ లెవెల్ ఎన్నికల అధికారులు మరియు విఆర్‌ఒలతో సమావేశం నిర్వహించారు. నియోజక వర్గంలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల జాబితాలో చాలా వరకు డబుల్ ఎంట్రీ నమోదయ్యాయని వాటిపై దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పండు బాబు ఎఇ ఆర్‌ఒ తెలియజేశారు. అలాగే పక్క రాష్ట్రాల్లో ఉంటున్న వారిని ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందని వాటిని తొలగించాలని సూచించారు. చనిపోయిన వారి ఓట్లు తొలగించే విధానానికి డెత్ సర్టిఫికెట్ ప్రామాణికంగా తీసుకుని పూర్తి పారదర్శకతతో కూడిన సమగ్ర ఓటరు జాబితా ను రూపొందించాలని కాట్రేనికొన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయితాబత్తుల పండు బాబు సమావేశం దష్టికి తీసుకువచ్చారు.ఈ సమావేశంలో నాలుగు మండలాల ఎన్నికల అధికారులు బిఎల్‌ఒలు, విఆర్‌ఒలు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో సమావేశం

నేటి నుంచి సామూహిక ఎలుకల నిర్మూలన

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలోని రైతు భరోసా కేంద్రాల్లో బుధవారం నుంచి సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తారని వ్యవసాయ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అమలాపురం రూరల్ అమలాపురం మండల పరిధి లో ఉన్న అన్ని రైతు భరోసా కేంద్రాలలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం ఈ నెల 7వ తేదీ నుంచి నిర్వహిస్తామని మండల వ్యవసాయాధికారి కె.ధర్మ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎలుకల నిర్మూలనకు బ్రోమోడయోలోన్, నూకలు కలిపిన విషపు మందు అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఉచితంగా అందుబాటులో ఉంటుందన్నారు. రైతులు అందరూ ఈ విషపు ఎరను పొలాల్లోని ఎలుక బొరియల్లో పెట్టి సామూహికంగా ఎలుకలను నిర్మూలించాలని విజ్ఞప్తి చేశారు. **కపిలేశ్వపురం** మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయ శాఖ ద్వారా బుధవారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు మండల వ్యవసాయాధికారి కెవిఎన్.రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకు చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఆత్రేయపురం మహాత్మా గాంధీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న పేద మెరిట్ విద్యార్థులకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ రాజమహేంద్రవరం ఆనంద రెసిడెన్సులో విమెన్ ఎంపవర్మెంట్ కు 42 విద్యార్థిని లకు మంగళవారం తూర్పుగోదావరి జిల్లా జెసి సిఎం తేజ్ భరత్ పాల్గొని స్కాలర్షిప్ చెక్కులు పంపిణీ చేశారు. జెసి మాట్లాడుతూ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సి ఎస్ ఆర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని అన్నారు.

కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థినిలకు స్కాలర్షిప్ ఉపయోగపడుతుందని ఈ మొత్తాన్ని అందించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సిఎస్ఆర్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బివిఆర్, స్పోర్ట్స్ మెయిన్ హెడ్ ఈశాంత్ మహమ్మద్, వెంకట్, ప్రవీణ్, విగ్నేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

కార్టూ'నిజం'

నర్సిపూడిలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-ఆలమూరు

నర్సిపూ డిలో జరిగిన 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో మంగళ వారం కొత్తపేట టిడిపి నియోజక వర్గ ఇన్చార్జ్ బండారు సత్యానం దరావు తనయుడు టిడిపి నాయకుడు బండారు సంజీవ్ పాల్గొన్నారు. ఆయన గ్రామంలో ఇంటింటికి పర్యటిస్తూ ప్రతి ఒక్కరికి సూపర్ సిక్స్ పథకాల గురుంచి వివరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న సంజీవ్

ప్రాథమిక విద్యపై కళాజాతా

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో మంగళవారం ఆలమూరు శ్రమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక విద్యపై కళాజాత కార్యక్రమాలు నిర్వహించారు. నేలటూరు, వల్లూరు, మాచర, వడ్లమూరు, గ్రామాల అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య , తదితర అంశాల పై అవగాహన కల్పించారు. అనంతరం శ్రమ కోఆర్డినేటర్ ఈశ్వరి మాట్లాడుతూ కార్యక్రమం ఈనెల 10వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

370 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని రామవరం జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న 370 కేజీల గంజాయిని జగ్గంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక సిఐ లక్ష్మణరావు మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేశారు. ఒరిస్సాలోని చిత్రకొండ గ్రామంలో మోటూ అనే వ్యక్తి 370 కేజీల గంజాయిని తీసుకొచ్చి గండేపల్లి మండలం మురారి గ్రామ పరిధిలోని పోలవరం కాలువ వద్ద దాచిపెట్టి హర్యానాకు చెందిన ఇబ్రహీం, జుబ్నా అనే ఇద్దరు వ్యక్తులకు అమ్మకం చేశారు. వీరు ఆ గంజాయిని మహారాష్ట్రకు చెందిన కంటైనరులోని క్యాబిన్ అరలో లోడు చేసి బయలుదేరారు. అయితే మార్గమధ్యలో రామవరం వద్ద గంజాయి తరలిస్తున్న వాహనం మరమ్మతుకు గురయ్యింది. దీంతో రామవరం వద్ద గల హర్యానా రాజస్థాన్ దాబా వద్ద ఆ వాహనానికి మరమ్మతులు చేస్తుండగా ఆ వాహనంలో గంజాయి ఉన్నట్లు వచ్చిన సమాచారంతో ఎసిబి నాగార్జునరావు, సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. ఈ దాడిలో గంజాయిని తరలిస్తున్న ఇబ్రహీం, జుబ్నేలను అరెస్టు చేసి రూ.7.50 లక్షల విలువ చేసే 370 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. గంజాయితో ఉన్న కంటైనర్‌తోపాటు, మూడు సెల్ఫోన్లు, రూ.1500 నగదును స్వాధీనం చేసుకుని, నిందితులను కోర్టులో ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. పరారీలో ఉన్న మోటును త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.

వాహనదారునిపై దాడి..

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

బీచ్ రోడ్డులో గంజాయి బ్యాచ్‌కు చెందిన కొందరు యువకులు వాహనదారునిపై దాడికి పాల్పడ్డారు. అతని వద్ద నగదును దోచుకున్నారు. తిరిగి దాడి చేయడంతో ప్రాణభయంతో వారి నుంచి తప్పించుకుని పోలీసులను ఆశ్రయించిన ఘటన సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఉప్పాడకు చెందిన ఒక వ్యక్తి సోమవారం తెల్లవారు జామున 3 గంటలకు తన సోదరుడిని తీసుకొచ్చేందుకు కాకినాడ బీచ్ రోడ్డు మీదుగా వెళ్తున్నారు. అయితే ఎస్‌ఐజెడ్ దాటిన తరువాత మధ్యలో ఉన్న కొందరు యువకులు ఆ వాహనదారుడిని అడ్డుకున్నారు. డబ్బులు డిమాండ్ చేశారు. ఎందుకు ఇవ్వాలంటూ ప్రశ్నించడంతో అతనిపై దాడికి పాల్పడి జేబులో ఉన్న నగదును లాక్కున్నారు. వారి నుంచి తప్పించుకుని వెళ్లే క్రమంలో రాళ్లతో దాడికి పాల్పడ్డారు. దీంతో బాధితుడు ఉరిలోకి వచ్చి తన స్నేహితులకు చెప్పగా అందరూ కలిసి సంఘటన ప్రాంతానికి వెళ్లారు. అయితే అక్కడికి దాడికి పాల్పడిన దుండగులు వెళ్లిపోయారు. దీంతో బాధితుడు కొత్తపల్లి స్టేషన్‌కు వచ్చి జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్ఐ స్వామినాయుడు మీడియాతో మాట్లాడుతూ జరిగిన సంఘటనపై కేసు నమోదు చేశామని, బీచ్ రోడ్‌లో పెట్రోలింగ్ చేస్తున్నామని, ఎవ్వరైనా అనుమానస్పదంగా కనిపిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. బీచ్ రోడ్డులో నిఘాను పెంపుదల చేస్తామని, ప్రజలు అధైర్యపడవద్దని తెలిపారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు కీలకం

ఇవిఎం, వివిప్యాట్ లపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, పాల్గొన్న అధికారులు

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది కీలకపాత్రని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో గోదావరి భవన్ నందు ఏర్పాటు చేసిన సెక్టార్ అధికారులు, పోలీస్ సెక్టార్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా సెక్టార్ అధికారులను నియమించి వారికి శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. రిటర్నింగ్ అధికారుల ఆధీనంలో సెక్టార్ అధికారులు అనుసంధానమై ఉంటారని అన్నారు. ఒక రిటర్నింగ్ అధికారి కింద 20 నుంచి 30 సెక్టర్లు ఉంటాయని, ఒక సెక్టార్ అధికారికి 10 నుంచి 12 పోలింగ్ కేంద్రాల పరిధి ఉంటుందన్నారు. సెక్టార్ అధికారులకు ఎన్నికల సమయంలో మెజిస్టీరియల్ అధికారాలు సంక్రమిస్తాయన్నారు.

సెక్టార్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల ఆదేశాల మేరకు మూడు సార్లు సందర్శించి వసతులను, ఓటర్లకు అనుకూలతలను పరిశీలించాలని సూచించారు. సెక్టోరల్ అధికారులు సెక్టార్ పోలీస్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణ సామగ్రి, చేయాల్సిన, చేయకూడని, చెక్ లిస్ట్, హ్యాండ్ బుక్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా ముఖ్యమన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుంచి ఎన్నికల కోడ్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందన్నారు. తెలిపారు. రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికలకు ఓటర్ జాబితా, ఇవిఎం, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సిబ్బంది కీలకమని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రతి ఎన్నికను కొత్తగానే చూడాలని, ఏ దశలోనూ ఎటువంటి తప్పిదాలకూ ఆస్కారం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంల నిర్వహణ అనే అంశంపై సెక్టార్ అధికారులకు అవగాహన కల్పించారు. సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యత యుతంగా నిర్వహించాలన్నారు.

జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, ప్రిసైడింగ్ అధికారుల మధ్య అనుసంధాన కర్తలుగా సెక్టార్ అధికారులు ముఖ్య భూమిక పోషిస్తారని, పోలింగ్ కేంద్రాలు, బూత్ స్థాయి అధికారులు, సిబ్బంది, మ్యాపింగ్, రూట్లు, ఓటర్లు సంబంధిత ఖచ్చితమైన సమాచారంతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.. పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఎలాంటి విషయమైన నేరుగా జిల్లా ఎన్నికల అధికారి, సహాయ ఎన్నికల అధికారులకు మాత్రమే సమాచారం అందించాలని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల తరలింపు సమయంలో ప్రభుత్వం కేటాయించిన వాహనాలను మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అందించిన ఇవిఎం, వి.వి ప్యాట్ మేనేజ్మెంట్ ప్రోటోకాల్, ప్రిసైడింగ్ హ్యాండ్బుక్, చెక్లిస్ట్ ఫర్ సెక్టార్ ఆఫీసర్, మ్యాపింగ్ మాన్యువల్ తదితర ఎన్నికల నియమావళిని తూ.చా. తప్పకుండా పాటించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అధికారులు బందస్తూర్తితో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో నూతనంగా మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులైన వికలాంగుల కొరకు ర్యాంపు, కనీస త్రాగునీటి సౌకర్యం, రన్నింగ్ వాటర్ తో మరుగుదొడ్డి, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, లైటింగ్, అవసర మైన ఫర్నిచర్, ఓటర్లు బారులుగా బారులు తీరేందుకు ఇబ్బంది లేకుండా, నీడ కొరకు షామియానాలు ఏర్పాటు చేయాలని, హెల్ప్ డెస్క్ వద్ద దివ్యాంగ నియమించాలని పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలో ఎటువంటి పార్టీ కార్యాలయం ఉండకూడదని చూసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్ మా ట్లాడుతూ క్రిటికల్ వసర్నబిలిటీ మ్యాపింగ్, అధికారులు చక్కటి ప్రణాళిక సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. ఓటు వేయడానికి వెళ్లే ఓటర్లను ఇబ్బంది పెట్టే వారి సమాచారాన్ని తమ దృష్టికి తెస్తే తగు చర్యలు తీసుకుని నిష్పక్షపాతంగా ఓటింగ్ జరిగేందుకు సహకరిస్తామన్నారు. అధికారులకు ఏవైనా సందేహాలు ఉంటే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తెచ్చి నివృత్తి చేసుకో వాలన్నారు.కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్‌ఒ సిహెచ్.సత్తిబాబు 7 నియోజకవర్గాలకు చెందిన రిటర్నింగ్ అధికారులు సెక్టార్ అధికారులు,పోలీస్ సెక్టార్ అధికారులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు 'పే బ్యాక్ టు ద సొసైటీ' చేయూత

ప్రజాశక్తి-రాజోలు

పొన్నమండ ప్రభుత్వ హైస్కూల్లో మంగళవారం దళిత చైతన్య వేదిక ఆధ్వర్యంలో నాయకులు పే బ్యాక్ టు ద సొసైటీ కార్యక్రమం నిర్వహించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.రోహిణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 73 మంది టెన్త్ విద్యార్థులకు పెన్నులు, అట్టలు, స్కేల్స్ తదితర సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ మాట్లాడుతూ సామాజిక బాధ్యత కల్గిన మిత్రుల సహకారంతోనే దళిత చైతన్య వేదిక సేవా కార్యక్రమలు నిర్వహిస్తుందన్నారు. దళిత చైతన్య వేదిక నాయకులు చేస్తున్న సేవలను రిటైర్డ్ ఎంఇఒ జొన్నలగడ్డ గోపాలకృష్ణ ప్రశంసించారు. కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక సమన్వయ కర్త బత్తుల జనార్ధనరావు, దళిత గిరిజన ఆదివాసీ సంఘ రాష్ట్ర కన్వీనర్ చిలకపాటి శ్రీధర్, బొడ్డపల్లి పుల్లయ్య, శెట్టిబత్తుల విజయకుమార్, మందపాటి మధు, గోగి మోహన్, పాస్టర్ కాకర్ల డేనియల్, దాకే సురేష్, సెకండ్ ఎంఇఒ టివిస్కేడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేస్తున్న దళిత చైతన్య వేదిక నాయకులు తదితరులు

పెదపట్నంలంకలో రోగులకు వైద్యపరీక్షలు

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించారు. వైద్యాధికారులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. **మామిడికుదురు** పెదపట్నంలంకలో నగరం పిహెచ్‌సి వైద్యాధికారి స్వర్ణలత ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ సుందర నీడి రాజేస్ కుమార్ ప్రారంభించారు. మండల పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి డి.సురేష్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు కొమ్ముల జంగమయ్య, వైసిపి మండల అధ్యక్షులు కొమ్ముల రాము తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** పేదకు జగనన్న ఆరోగ్య సురక్షతో నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు అన్నారు.చల్లపల్లి పంచాయతీ పర్రపేట గ్రామ సచివాలయంలో మంగళవారం సర్పంచ్ ఇసుకపట్ల జయమణి అధ్యక్షతన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.పి హెచ్ సి వైద్యాధికారులు ఢిల్లీ ప్రసాద్,సోహైల్ లు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు.కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కెఎస్.గౌరి కుమారి, ఆరోగ్య విస్తరణాధికారి విప్పర్తి వరప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి పెట్టా నాగేశ్వరరావు, పిహెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

హోం మంత్రిని కలిసిన ఎంఎల్ఎ అశోక్

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పుదుచ్చేరి హోంమంత్రి నమశ్శివాయంను తన స్వగృహంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యానాం సమస్యలను చర్చించినట్లు ఎంఎల్ఎ స్థానిక మీడియాకు తెలిపారు. ముఖ్యంగా ఒఎన్‌జిసి నుంచి మత్స్యకారులకు రావలసిన వేట నష్టపరిహారం సాధ్యమైనంత త్వరగా విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అలాగే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారిని నియమించాలని, విద్యా శాఖలో పనిచేస్తున్న పారాటీచర్స్, ఖాదీలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయా అంశాల పట్ల హోంమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

వైద్య ఆరోగ్య శాఖ టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

ప్రజాశక్తి - ఉంద్రాజవరం

ఉంద్రాజవరం పిహెచ్‌సి పరిధిలోని హెల్త్ అండ్ వెల్నెస్ హెచ్‌డబ్ల్యూసి-1లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించింది. పారా మెడికల్ ఆఫీసర్ డిపిఎంఒ డాక్టర్ సంధ్యరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా గణాంక శాఖాధికారి జి.బాస్కర్, డిపిహెచ్‌ఎంఒ వసంతలక్ష్మి, డేటా మేనేజర్ రామకష్ణ, అర్జున్ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. గర్భిణులకు అందిస్తున్న వైద్యసేవల రికార్డులు,పిల్లల టీకాల నమోదు రిజిస్టర్లు పరిశీలించారు. వైద్యాధికారి ఉషాదేవి, ఎం.సుబ్రహ్మణ్యం, పబ్లిక్ హెల్త్ నర్స్ కెడివిఎల్.కుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు జి.శ్రీనివాస్, నాగమణి, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టు నివారణపై అవగాహన

ప్రజాశక్తి - చాగల్లు

బ్రాహ్మణగూడెం పిహెచ్‌సిలో స్పర్శ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవాలను వైద్యాధికారి డాక్టర్ కె.నిశిత, డాక్టర్ పిఆర్ఎల్.దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ అనుమానిత కేసులు గుర్తించి దాని ద్వారా నిర్ధారన చేసి మందులను ఇవ్వడం ద్వారా కుష్టు వ్యాధిని పూర్తిగా నివారించొచ్చన్నారు. అనుమానితులు స్థానిక పిహెచ్‌సి లేదా గ్రామ స్థాయిలో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లకు వెళ్లి వైద్య పరీక్షలను చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్‌ఒ ఆఫీస్ పిఎంఒ కె.వీరలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - ఉంద్రాజవరం

స్థానిక పిహెచ్‌సిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై మంగళవారం సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఉషాదేవి మాట్లాడుతూ నులిపురుగుల కారణంగా రక్తహీనత వస్తుందన్నారు. ఆహారం తీసుకునే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవలన్నారు. మడలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ ఎం.సుబ్రహ్మణ్యం, ఆరోగ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గోకవరం

రంపయర్రంలో వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు మంగళవారం నాయకులు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ వారు మాట్లాడారు. జల్‌జీవన్ మిషనర్ నిధులు రూ.24 లక్షలతో 60 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్‌ట్యాంకును నిర్మించనున్నామన్నారు. రెండు నెలల్లో పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ట్యాంకు పూర్తయితే గ్రామానికి తాగునీటి కొరత తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాకారపు ధర్మరాజు, వైసిపి నాయకులు సుంకర వీరబాబు, కన్వీనర్ పాటి రాంబాబు, మాజీ సర్పంచ్ దాసరి చినబాబు, వైస్ ఎంపిపి మడికి మైనర్‌బాబు, అడబాల వెంకటేశ్వరరావు,దంగేటి వెంకటరత్నం, టిడిపి నాయకులు బాదంపూడి ప్రకాష్ ఉంగరాల రాము, సత్యం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనునలు నిడదవోలు మున్సిపల్ కమిషనర్ కోన శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. రహదారులు, డ్రెయినేజీలు, తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు, పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. అనంతరం డంపింగ్ యార్డ్‌ను సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, డోర్ నెం. 4-1X, పురుషోత్తపల్లి, నిడదవోలు మండలం, జుజ్జవరపు రాహుల్, S/o. రవి అను నా యొక్క పాస్‌పోర్టు నెంబరు **V4829727,** ది. 24-01-2024వ తేదీన జిరాక్స్ నిమిత్తం నా స్వగ్రామము అయిన పురుషోత్తపల్లి నుండి నిడదవోలు వెళ్ళుచుండగా నిడదవోలులో నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. కావున ఎవరికైన దొరికినచో ఈ నెంబరుకు అడ్రసుకు తెలియజేయగలరు.

జుజ్జవరపు రాహుల్
S/o. రవి
సెల్: 9393533244

వార్డుల్లో సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి-మండపేట

మహిళతో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ రాణి

వార్డుల్లో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వార్డు పర్యటన చేపడుతున్నామని మున్సిపల్ ఛైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. మంగళవారం స్థానిక 20వ వార్డులో ఆమె కౌన్సిల్ సభ్యులు తదితరులతో కలిసి వార్డులో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ టిడిపి నాయకులు పలువురు వార్డు ప్రజలు టిడిపిలో చేరారంటూ అమాయక ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని వార్డులో కొందరు అమాయకులను తీసుకువెళ్లి వారికి తెలియకుండానే టిడిపి పార్టీలో చేర్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న స్థానిక 20వ వార్డు వైఎస్ఆర్ కాలనీలోని వాలంటీర్ తోట సుశీల కుటుంబాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి మంగళవారం పరామర్శించారు.త్వరితగతిన కోలుకోవాలని బాధిత కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆమె వెంట కౌన్సిలర్ శెట్టి కళ్యాణి, సచివాలయ కన్వీనర్లు గనిపే భూషణం, పొడగట్లపల్లి పద్మ,పేనేడ్డి కపావతి, యాదగని చంటి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం తొలగించాలని ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

పట్టణం శ్రీరాంపురంలో ఇళ్ల మధ్య ఉన్న మద్యం దుకాణం ను తొలగించాలంటూ జనసేన టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా వ నిర్వహించారు.రెండు పర్యాయాలు స్పందన లో ఫిర్యాదు చేసినా స్పందించని అధికారులు తీరు పై స్థానికులు మహిళలు మండిపడ్డారు.డబ్బులకు ఆశపడి లిక్కర్ డిపో మేనేజర్ ప్రజలు జీవితాలతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆరోపించారు.ఈ ధర్నా లో జనసేన ఇంచార్జి శెట్టిబత్తుల రాజబాబు, టిడిపి నాయకులు వాసంశెట్టి సత్యం, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎఐపై పట్టు అవసరం

ప్రజాశక్తి -దేవరపల్లి

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఎఐ)పై విద్యార్థులు పట్టు సాధించాలని సామాజిక విశ్లేషకులు, మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజు సూచించారు. 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్- డీప్ ఫేక్ టెక్నాలజీ' అనే అంశం యర్నగూడెం హైస్కూల్ విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. సాంకేతిక రంగంలో కృత్రిమ మేధస్సు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం పలికిందన్నారు. విద్యార్థులు టెక్నాలజీ సహాయంతో నాణ్యమైన విద్యను అభ్యసించాలన్నారు. సాంఘిక మాధ్యమాలు చిందిస్తున్న అనైతిక ధోరణులకు దూరంగా ఉండాలన్నారు. విలువలకు, సంస్కారంతో కూడిన చదువులకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. బట్టీ చదువులు ప్రతిభకు ప్రతిబంధకమన్నారు. భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు లభించాలంటే 'ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్'పై పట్టు సాధించాలన్నారు. అనైతిక వెబ్‌సైట్లకు దూరంగా ఉండాలని, చైల్డ్ ఫోర్న్ గ్రాఫిక్ వీడియోల పట్ల, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

దస్తావేజులు పోయినవి

తూ॥గో॥ జిల్లా, కొవ్వూరు పట్టణంకు చెందిన శ్రీమతి వర్రి అరుణ జ్యోతి, భర్త: సత్య వెంకట సన్యాసి రావు నాయుడు తెలియ జేసుకొనునది.., నాకు తూ॥గో॥ జిల్లా బొమ్మురులో ఆర్.ఎస్. నంబర్ 101 లో ప్లాట్ నంబర్ 24 లో 210-83 చ॥గ॥ ఇంటి స్థలము కలదు. ఈ ఆస్తికి సంభందించి కడియం సబ్-రిజిస్టర్ కార్యాలయంలో 2590/2001 నంబర్‌తో రిజిస్టర్ కాబడిన లింకు డాక్యుమెంట్ మరియు కొలమురు గ్రామంలో ఆర్.ఎస్.నంబర్ 748/2లో ప్లాట్ నంబర్ 6 తో 318 చ॥గ॥ ఇంటి స్థలముకు చెందిన పిడింగోయ్య సబ్-రిజిస్టర్ కార్యాలయంలో 6210/2004 నంబర్‌తో రిజిష్టర్ చేయబడిన లింకు దస్తావేజులు మొత్తం రెండు లింకు దస్తావేజులు ది.02-02-2024వ తేదీన జిరాక్స్ నిమిత్తం నా ఇంటి వద్దనుండి నా భర్తతో కలసి బైక్ పై కొవ్వూరు మెయిన్ బజార్‌కు వెళుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. దరిమిలా చుట్టుప్రక్కల వెతికిననూ కనిపించలేదు. కావున ఈ ఒరిజినల్ లింకు దస్తావేజులు దొరికిన వారు దయచేసి క్రింద తెలియజేసిన అడ్రస్‌కు సమాచారం అందించవలసిందిగా కోరుచున్నాను.

శ్రీమతి వర్రి అరుణ జ్యోతి,
భర్త: సత్య వెంకట సన్యాసి రావు నాయుడు,
జి.వి.కే.అవెన్యూ అపార్ట్‌మెంట్,
భాష్యం స్కూల్ ఎదురుగా, రైల్వే స్టేషన్ సమీపంలో,
కొవ్వూరు-534350. సెల్: 91333 32383

మహారాజశ్రీ 3వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

E.P. No. 2/2023 in O.S. No. 273/2021

Between:

అల్లంకి శివప్రసాద్ *..DHR/Plaintiff*

మరియు

వెలగ జగదీశ్వర వీర వెంకట ప్రసాద్, S/o. సత్తిరాజు, హిందువు, డో.నెం. 45-2-29, ఆంధ్రా నగర్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.

...JDR/Defendant

పై నెంబరు E.P. లో JDR అయిన మీకు కోర్టు ద్వారా సేల్స్ నోటీసులు ఎన్నిసార్లు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నారు. పై నెంబరు E.P. Sales ప్రొసీడింగ్స్‌లో **ది. 28-2-2024 మీ హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున వాయిదా రోజు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలసి ఉన్నది. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియచేయడం జరిగినది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

జి.యు.వి.బి.రాజు
రాజమండ్రి DHR తరపు న్యాయవాది
ది.07-02-2024 రాజమండ్రి

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

E.P. No. 3/2022 in O.S. No. 36/2021

Between:

పోలవరపు సత్యన్నారాయణ *..DHR/Plaintiff*

మరియు

సిర్రా జేమ్స్ డేవిడ్, S/o. డేవిడ్‌రాజు, డో.నెం. 101-8-312, లత ప్లాజా, చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఎదురుగా, ధవళేశ్వరం, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.

...JDR/Defendant No.2

పై నెంబరు E.P. లో JDR అయిన మీకు కోర్టు ద్వారా సేల్స్ నోటీసులు ఎన్నిసార్లు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నారు. పై నెంబరు E.P. Sales ప్రొసీడింగ్స్‌లో **ది. 12-2-2024 మీ హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున వాయిదా రోజు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలసి ఉన్నది. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియచేయడం జరిగినది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

తాడిచర్ల శ్రీనివాసరావు
DHR తరపు న్యాయవాది
రాజమండ్రి రాజమండ్రి
ది.07-02-2024 సెల్: 9652011520

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P. No. 125/2023

బిట్వీన్:

శ్రీమతి చల్లా విజయ **-పిటీషనరు**

మరియు

శ్రీ చల్లా శ్రీనివాస్ **-రెస్పాండెంటు**

రెస్పాండెంటు: చల్లా శ్రీనివాస్, తండ్రి: లేటు కృష్ణారావు, C/o. చల్లా జ్యోతి, 55 సం॥రాలు, సెక్యూరిటీ గార్డ్, డోర్ నెం. 61-5-11, పి.యన్.టి. కాలనీ, 23వ వార్డు, రాజమండ్రి, సెల్: 9705669964.

పై నెంబరు పిటిషనులో పిటిషనరు మీపై విడాకులు పిటిషను దాఖలు చేసిన దర్మిలా రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించియున్నప్పటికి మీరు తీసుకొనని కారణముగా శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషను ద్వారా నోటీసులు అమలు నిమిత్తం వాయిదా వేసీయున్నారు. **ది. 22-2-2024వ సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** లగాయితూ మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 22-2-2024

ముద్దన శ్రీనివాసరావు, న్యాయవాది
పెదతాడేపల్లి, తాడేపల్లిగూడెం మండలం
సెల్: 9948837320

In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District

M.V.O.P. No. 69/2023

Between:

Pemmadi Ramaraju *...Petitioner*

AND

Shankar Sahoo and Others *...Respondents*

Notice to Respondent:

R-1: Shankar Sahoo, S/o. Antaka Sahoo, Hindu, age 27 years, D.No. 21, 3rd Jatti, Capstar One barji, Fishing Harbor, Vakalapudi Village, Kakinada Rural Mandal, E.G.Dt., PIN: 533005. (Rider of Hero Glamour Motor Cycle bearing Regd. No. AP 05 EQ 0615).

R-2: Karri Kumari, W/o. Chinna Appalanaidu, D.no. 92-3, BC Peta, Rowthulapudi Village, Routhulapudi Mandal, E.G.Dt., Pin: 533446 (Owner of Hero Glamour Motor Cycle bearing Regd. No. AP 05 EQ 0615).

In the above M.V.O.P. No. 69/2023 the 1st and 2nd Respondents hearing date stand posted **to 23-02-2024 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex-party in your absence.

Hearing date: 23-02-2024

N.RAJASEKHAR
Amalapuram Advocate, Amalapuram
Dt. 03-02-2024 Cell: 9849193665

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

Present: Smt. P.Ramalakshmi Patnaik

A.A.C.F. No. 48 of 2022

Between:

M/s. Margadarsi Chit Fund Pvt. Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd.,) Mandapeta Branch, Rep. by its Foreman/ Branch Manager ***...Disputant***

AND

V.Linga Raju and Others ***...Opponents***

Opponent-1: Veduruparthy Linga Raju, S/o. Ramachandra Murthy, Business, R/o. D.No. 4-19-56, F.No. 302, R.K.Square Apartment, Iswarya Nagar, Mandapeta.

Opponent-4: Veduruparthy Raja Rajeswari, W/o. Linga Raju, Business, R/o. D.No. 4-19-56, F.No. 302, R.K.Square Apartment, Iswarya Nagar, Mandapeta.

పై నెంబరు దావాలో డిస్ప్యూటెంట్ కంపెనీ వార్కి రావలసిన బాకీ **రూ. 10,82,440/-లు** కొరకు పై నెంబరు దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో అపోనెంట్స్ 1 మరియు 4 ల హాజరు నిమిత్తం ది. 20-02-2024వ తేదీకి వాయిదా ఉన్నది. పై దాఅలో మీకు ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజున అనగా **ది. 20-02-2024వ తేదీ ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిష్ట్రార్, కాకినాడ వారి ఎదుట హాజరై తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

By order of
DEPUTY REGISTRAR OF CHITS, Kakinada

In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District

M.V.O.P. No. 91/2023

Between:

Muramalla Sitamma and Others

(Petitioners 3, 4 are being minors represented by their mother and natural guardian Muramalla Vijaya P1) ***...Petitioners***

AND

Gorrella Sathyanarayana and Others ***...Respondents***

Notice to Respondent:

R-1: Gorrela Sathyanarayana, S/o. Veeraju, Hindu, age 58 years, Door No. 4-28, Nagavamsam Peta, Someswaram, Rayavaram Mandal, E.G.Dt., Pin: 533261. (Driver of Lorry bearing Regd. No. AP 05 V 3879)

R-2: Laleti Satyavathi, C/o. Sai Kumar, Hindu, age 40 years, Door No. 5-81/1, Kapula Street, Someswaram Village, Rayavaram Mandal, E.G.Dt., Pin: 533261. (Owner of Lorry bearing Regd. No. AP 05 V 3879)

In the above M.V.O.P. No. 91/2023 the 1st and 2nd Respondents hearing date stand posted **to 22-02-2024 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex-party in your absence.

Hearing date: 22-02-2024

N.RAJASEKHAR
Amalapuram Advocate, Amalapuram
Dt. 03-02-2024 Cell: 9849193665

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

Present: Smt. P.Ramalakshmi Patnaik

A.A.C.F. No. 46 of 2022

Between:

M/s. Margadarsi Chit Fund Pvt. Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd.,) Mandapeta Branch, Rep. by its Foreman/ Branch Manager ***...Disputant***

AND

V.Linga Raju and Others ***...Opponents***

Opponent-1: Veduruparthy Linga Raju, S/o. Ramachandra Murthy, Business, R/o. D.No. 4-19-56, F.No. 302, R.K.Square Apartment, Iswarya Nagar, Mandapeta.

Opponent-4: Veduruparthy Raja Rajeswari, W/o. Linga Raju, Business, R/o. D.No. 4-19-56, F.No. 302, R.K.Square Apartment, Iswarya Nagar, Mandapeta.

పై నెంబరు దావాలో డిస్ప్యూటెంట్ కంపెనీ వార్కి రావలసిన బాకీ **రూ. 3,65,041/-లు** కొరకు పై నెంబరు దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో అపోనెంట్స్ 1 మరియు 4 ల హాజరు నిమిత్తం ది. 20-02-2024వ తేదీకి వాయిదా ఉన్నది. పై దాఅలో మీకు ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజున అనగా **ది. 20-02-2024వ తేదీ ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిష్ట్రార్, కాకినాడ వారి ఎదుట హాజరై తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

By order of
DEPUTY REGISTRAR OF CHITS, Kakinada

దావా ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం జూనియర్ సివిల్ జడ్జి మరియు జుడీషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ వారి కోర్టులో, పెద్దాపురం

I.A. 60/2023 in O.S. No. 39/2023

బిట్వీన్:

జోకా మణికంత **-వాది**

అండ్

భీమవరపు బాబ్జీ **-ప్రతివాది**

ప్రతివాది అడ్రసు:

భీమవరపు బాబ్జీ, S/o. చంటిబాబు, వయస్సు 31 సం॥లు, డో.నెం. 1-57, రామవరం గ్రామం, జగ్గంపేట మండలం, కాకినాడ డిస్ట్రిక్ట్.

పై నెంబరు దావాలో మీపై కోర్టులో దావా పరిహారం నిమిత్తం వాదిగారు దావా దాఖలు చేసినారు. సదరు దావాలో ప్రతివాది అయిన భీమవరపు బాబ్జీ, S/o. చంటిబాబు అనే మీకు కోర్టు వారు ఎన్నిమార్లు సమన్లు పంపినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై దావా I.A. 60/2023 in O.S. No. 39/2023 పెద్దాపురం కోర్టులో ది. 20-02-2024 వాయిదా అయి ఉన్నది. కావున మీరు శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 20-02-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు అయి పై దావాలో మీకు ఉన్న ఆక్షేపణలు తెలియజేయ వలసినదిగా కోరుచున్నాము. లేనిచో దావా మరియు పిటిషన్లు మీకు పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

వందే విజయ రాజ్‌కుమార్
వాది/పిటిషనర్ తరపున అడ్వకేట్
సామర్లకోట, సెల్: 8555051549

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

Present: Smt. P.Ramalakshmi Patnaik

A.A.C.F. No. 356 of 2021

Between:

M/s. Margadarsi Chit Fund Pvt. Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd.,) Mandapeta Branch, Rep. by its Foreman/ Branch Manager ***...Disputant***

AND

G.Lakshmi and Others ***...Opponents***

Opponent-1: Garapati Lakshmi, W/o. V.Kishore Kumar, D.No. 2-498, Road No.2, Iswarya Nagar, Ramanayyapeta, Kakinada.

Opponent-4: Vattikuti Krishna Kishore, S/o. V.Satyanarayana, Business, R/o. D.no. 2-498, Road No. 2, Iswarya Nagar, Ramanayyapeta, Kakinada.

Opponent-6: Vattikuti Satyanarayana, S/o. Sri Rama Murthy, Property Holder, R/o. D.No. 2-498, Road No.2, Iswarya Nagar, Ramanayyapeta, Kakinada.

పై నెంబరు దావాలో డిస్ప్యూటెంట్ కంపెనీ వార్కి రావలసిన బాకీ **రూ. 14,09,205/-లు** కొరకు పై నెంబరు దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో అపోనెంట్స్ 1, 4 మరియు 6 ల హాజరు నిమిత్తం ది. 20-02-2024వ తేదీకి వాయిదా ఉన్నది. పై దాఅలో మీకు ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజున అనగా **ది. 20-02-2024వ తేదీ ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిష్ట్రార్, కాకినాడ వారి ఎదుట హాజరై తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

By order of
DEPUTY REGISTRAR OF CHITS, Kakinada

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 18/2022 in O.S. 7/1998

గుత్తుర్తి మంగతాయారు & ఇతరులు ***...DHRs/ Plaintiffs***

AND

గుబ్బల నేరెళ్ళు మరియు ఇతరులు ***...JDRs/ Defendants***

To:

JDR-10: బవిరిశెట్టి గంగాధరరావు, S/o. సత్యన్నారాయణ, 42 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 13-1-65, గొల్లవీధి, పిఠాపురం, కాకినాడ జిల్లా.

JDR-11: గుబ్బల మహలక్ష్మి, W/o. గంగాధరరావు, 40 సం॥లు, గృహిణి, డో.నెం. 13-2-140, మాధవస్వామి చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.

పై నెంబరు E.P లో 10వ మరియు 11వ JDR లు అయిన బవిరిశెట్టి గంగాధరరావు మరియు గుబ్బల మహలక్ష్మి అనే మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సదరు E.P. 18/2022 లో ఎన్నిసార్లు నోటీసులు పంపించిన సదరు నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీక తెలియజేయునది ఏమనగా, మీరు **ది. 14-02-2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియజేసుకొనవలసిందిగా ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది. మీరు అలా హాజరు కానిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయుచున్నాము.

//By Order of the Hon'ble Senior Civil Judge's Court, Pithapuram//

G.SURYAPRAKASH RAO, Advocate
Pithapuram, Cell: 7013642337